సమగ్ర విచారణ జరిపించండి

- అప్పటివరకు రేషన్‌డీలర్ల నియామక ప్రక్రియను నిలిపివేయండి
- లేనిపక్షంలో అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్ ముట్టడిస్తాం
- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్‌కుమార్

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్‌కుమార్

కలెక్టరేట్, సెప్టెంబర్ 23: రేషన్ డీలర్ల నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, అప్పటివరకు ఈ ప్రక్రియను నిలిపివేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్‌కుమార్ కోరారు. లేనిపక్షంలో అభ్యర్థులతో కలిసి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో బీవైనగర్ సీఐటీయూ కార్యాలయంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అరుణ్‌కుమార్ మాట్లాడారు. సిరిసిల్ల డివిజన్‌లోని ఏడు మండలాల్లో 58దుకాణాల డీలర్ల నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై కలెక్టర్ స్పందించాలన్నారు. ఈ నెల 15న నిర్వహించిన పరీక్షకు 830మంది దరఖాస్తు చేసుకోగా, రిజల్ట్ మెరిట్ లిస్ట్ జాబితా విడుదల చేయకుండానే కొందరిని ఇంటర్వ్యూలకు పిలువడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. కలెక్టర్, పౌర సరఫరాల శాఖ మంత్రి స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేశ్, జిల్లా నాయకులు నాగరాజు, అనిల్, పడిగె మహేశ్, దినకర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, సెప్టెంబర్ 23 : ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణికి పలువురు జిల్లా స్థాయి అధికారులు సమయానికి హాజరు కాకపోవడంతో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణికి ప్రజల నుంచి 167 వినతులు వచ్చాయన్నారు. అదే విధంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మల్లారెడ్డిపేటకు చెందిన దివ్యాంగుడు బైరగోని విజయ్‌కుమార్ ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి తనకు వైద్యం చేయించాలని కోరగా, వెంటనే ఆయన స్పందించారు. విజయ్‌కుమార్‌ను వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు. సిరిసిల్ల మున్సిపల్ ద్వారా స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షణలో నిర్మించిన టైటిల్ మరుగుదొడ్లను వినియోగంలో లేని వాటిని వినియోగంలోకి తేవాలని సిరిసిల్ల పౌరసంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్ కోరారు. ఎస్సీ స్టడీ సర్కిల్‌లో తన అర్హతకు తగిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని బికాం కంప్యూటర్స్, ఎంబీఏ చదివిన దివ్యాంగుడు బూర్ల వెంకటేశ్ వినతిపత్రం అందించాడు. వేములవాడ మండలం కొడుముంజ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని మాదిగ కులానికి చెందిన దివ్యాంగుడు వెంకటేశ్ సెల్‌ఫోన్ దుకాణంలో పని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నానని, ఎస్సీ కార్పొరేషన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కేటాయించాలని దరఖాస్తు అందజేశారు.

ప్రజావాణిలో దరఖాస్తు దారుతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎస్ఐ రామ్మోహన్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 23 : తంగళ్లపల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌ను సోమవారం బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, సిరిసిల్ల సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, గుగ్గిల్ల అంజయ్యగౌడ్, ఆవునూరి వెంకటరాములు, సిలువేరి నర్సయ్య, కురుమ రాజయ్య, ఆత్మకూరి చంటి యాదవ్, బండి దేవందర్‌యాదవ్, అబ్బాడి అనిల్‌రెడ్డి, సిలువేరి చిరంజీవి, శ్యాగ దేవేందర్, గుండు ప్రేమ్‌కుమార్, కొయ్యడ రమేశ్, ఎడ్ల రవి, శ్యాగ దేవేందర్, రషీద్, రామాగౌడ్, శ్రీధర్,మోతె మహేశ్, అమర్‌రావు, నవీన్‌రావు, మోహన్‌రెడ్డి, ఏల్లయ్య తదితరులు ఉన్నారు.

అధికారులు పారదర్శకంగా పని చేయాలి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 23: ప్రభుత్వం చేపడుతున్న నూతన నియామకాల్లో అధికారులు పారదర్శకంగా పని చేయాలని అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్ సూచించారు. ఈ మేరకు సోమవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ దుకాణాల కేటాయింపులో భాగంగా నిర్వహించిన రాత పరీక్షకు సంబంధించి వివరాలు నోటీస్ బోర్డులో ఏర్పాటు చేయాలని కోరారు. సిరిసిల్లలో ఏర్పాటు చేసిన ఎస్సీ స్టడీ సర్కిల్‌లో తప్పనిసరిగా ఎస్సీలకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం పట్టణాధ్యక్షుడు నేదూరి లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గడ్డం కిరణ్, కొమ్ము రవి, సురేందర్, పంగ వెంకటేశ్, కొమ్ము త్యాగరాజు, రాజు, గడ్డం హన్మంతు, ఆకునూరి బాలకిషన్, తదితరులున్నారు.

నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదాం

- కార్మిక చట్టాలను రక్షించుకుందాం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ

పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

కలెక్టరేట్, సెప్టెంబర్ 23: కేంద్రం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదామని సీఐటీయూ రాజన్నసిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 23న 'బ్లాక్ డే' కార్యక్రమాన్ని చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా సీఐటీయూ రాజన్నసిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కార్మిక హక్కులను రక్షించుకోవాలి, 8 గంటల పని దినాలను అమలు చేసుకునేందుకు పెద్ద ఎత్తున బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఇక్కడ సీఐటీయూ నాయకులు సిరిమల్ల సత్యం, ఉడుత రవి, మచ్చ వేణు, గాజుల రాజు, అడిచర్ల రాజు, దోమల రమేశ్, చింతకింది సుదన్, అవధూత హరిదాసు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

కుల సంఘాల అభ్యున్నతికి పాటుపడతాం

వేములవాడ, సెప్టెంబర్ 23: వేములవాడ పట్టణంలోని రజక కుల సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడుతగా పట్టణంలోని 32కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. ఈ సామాజిక భవనాలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా ఉపయోగపడతాయని తమ వంతు బాధ్యతగా నిధులు కేటాయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహేశ్, కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, నాయకులు సాగరం వెంకటస్వామి, చిలుక రమేశ్, కనికరపు రాకేశ్, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బంది శ్రమదానం

వ్యర్థాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 23 : సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని మానేరు వాగు శివారు ప్రాంతంలో సిబ్బంది శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మీర్జ ఫసహత్ అలీ బేగ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం (మాస్ క్లీనింగ్) చేసినట్లు తెలిపారు. వినాయక నిమజ్జనం పూర్తయిన ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో శ్రమదానం చేపట్టినట్లు పేర్కొన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, అంజాగౌడ్, మున్సిపల్, మెప్మా సిబ్బంది తదితరులున్నారు.

పత్తిలో రసం పీల్చే పురుగు నివారణపై అవగాహన

పత్తి పంటను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్ర వేత్తలు, రైతులు

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 22 : పత్తి పంటలో రసం పీల్చు పురుగు నివారణపై మండలంలోని పెద్దలింగాపూర్‌లో ఏరువాక కేంద్రం, కరీంనగర వ్యవసాయ శాస్త్ర వేత్తలు సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్ర వేత్తలు మాట్లాడుతూ గ్రామంలో రైతులు వేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. పత్తి పంటలో కాయ కుళ్లు, రసం పీల్చు పురుగు, ఆకుమచ్చ తెగుళ్లు ఆశించిందన్నారు. వీటి నివారణకు ప్రొఫికోనజోల్ ఎకరాకు 200 ఎంఎల్ పిచికారీ చేయాలన్నారు. శాస్త్ర వేత్తలు రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి జ్యోతి, మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్, ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ ఉన్నారు.

మజీద్‌లో చోరీ..

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 23: మండల కేంద్రంలోని బురుజు వద్దనున్న మజీద్‌లో చోరీ జరిగిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మజీద్‌లో ఆరు హుండీలుండగా, ప్రతి శుక్రవారం ప్రార్థనలకు వచ్చే భక్తులు తోచినంత డబ్బును హుండీలో వేస్తుంటారు. కాగా, సోమవారం సదరు హుండీలన్నీ కనిపించకుండా పోయినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సిరిసిల్ల శాఖ గారు. శ్రీ అంచ హన్మంత రెడ్డి @సత్యసాయి S/o. రామచంద్రరెడ్డి, భగవంతరావునగర్, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి ఖాళీ స్థలం, ప్లాట్ నెం:165 & 174 మరియు ప్లాట్ నెం.173లో భాగం క్రమంగా దీని విస్తీర్ణంలు:231 చ॥గ॥ & 232. 50 చ॥గ॥ మరియు 77.50 చ॥గ॥ కలిపి వీటి మొత్తం విస్తీర్ణంలు: 541 చ॥గ॥, వీటి యొక్క యొక్క సర్వేనెంబర్ 8&9, వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజ్యములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 5 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 23-09-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558.

ఎస్జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 23 : ఎస్జీఎఫ్ మండల స్థాయి క్రీడాపోటీల్లో గొల్లపల్లి జ్ఞానదీప్ విద్యార్థులు ప్రతిభ చూపారు. సోమవారం కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ వివరాలు వెల్లడించారు. బాయ్స్ అండర్ -17 ఖోఖోలో ప్రథమ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే బాయ్స్ అండర్-14 వాలీబాల్‌లో ద్వితీయ బహుమతి, చల్ల రవి ప్రకాశ్‌రెడ్డి వంద మీటర్ల పరుగుపందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్ మూడింట్లో ప్రథమ స్థానం సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్ఐ రమాకాంత్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఏఎంసీ నూతన పాలకవర్గానికి సన్మానం

పాలక వర్గాన్ని సన్మానిస్తున్న నేతలు

గంభీరావుపేట, సెప్టెంబర్ 23: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సోమవారం సముద్రలింగాపూర్‌లో నేతలు ఘనంగా సన్మానించారు. నూతనగా నియమించబడిన గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డితో పాటు డైరెక్టర్లను నేతలు సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాండ్లు, నేతలు ఈడిగ పరుశరాములు, రామచంద్రారెడ్డి, కిషన్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు ఉన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన ఇమ్రాన్

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 23 : గల్ఫ్ బాధితుడు ఇమ్రాన్ సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను వేములవాడలో కలిశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇమ్రాన్ రెండు నెలల క్రితం సౌది అరేబియాకు వెళ్లగా, అనారోగ్యం భారీన పడడంతో ఇంటికి పంపాలని యాజమాన్యాన్ని కోరగా, పంపకుండా తనను కొడుతున్నారంటూ సోషల్ మీడియాలో వీడియో పోస్టు చేశాడు. ఈ విషయంపై స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వం ద్వారా ఇండియన్ ఎంబసికి లేఖ రాశారు. దీంతో ప్రభుత్వ విప్ చొరవతో ఇమ్రాన్ ఈ నెల 18న సిరిసిల్లకు సురక్షితంగా చేరుకున్నాడు. ఈ మేరకు వేములవాడలోని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ నివాసానికి వెళ్లి కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.

లక్కీడ్రా విజేతల ఎంపిక

వేములవాడ రూరల్ : వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ డిలక్స్‌బస్‌లో ప్రయాణించిన మహిళలకు లక్కీడ్రా విజేతలను ఎంపిక చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. కాగా, సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా లీగల్ మెట్రాలజీ రూపేశ్ కుమార్ హాజరు కాగా, వారి చేతుల మీదుగా సిరిసిల్లకు చెందిన ఇందిరా, విజయలక్ష్మి, శ్రీలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, పీఆర్వో శ్రీనివాస్ యాదవ్, బస్‌పాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE
★MARUTHI SWIFT vxi-2021
Model. Accidental Vehicle.
Vehicle No: TS02FH1692, Contact: INDUSIND Bank. Cell: 99593 45748.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బాలిక కిడ్నాప్‌నకు యత్నం

బాలిక కుటుంబ సభ్యులు రాకతో తప్పించుకున్న యువకుడు

చందుర్తి, సెప్టెంబర్ 23 : తనను పెళ్లి చేసుకోవాలంటూ ఏడాదిగా వేధించడంతో పాటు సోమవారం ఉదయం బాలిక పాఠశాలకు వెళ్తుండగా కిడ్నాప్ చేసేందుకు యత్నించగా, విషయం తెలుసుకున్న బాలిక కుటుంబ సభ్యులు రాకతో సదరు యువకుడు మరో యువకులతో కలిసి కారులో పరారైన ఘటన చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులో జరిగింది. పోలీసుల గ్రామస్తుల తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రా మానికి చెందిన 13 ఏండ్ల బాలికను కొడిమ్యాల మండలంలోని ఓ గ్రామానికి చెందిన సతీశ్ కొంతకాలంగా చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో కూలి పని చేస్తూ ఉంటున్నాడు. బాలిక ఉదయం పాఠశాలకు వెళ్తుండగా , ఆశీరెడ్డిపల్లి గ్రామ శివారులో మరో యువకుడితో కారులో వచ్చిన సతీశ్ బాలికను చెంపపై కొట్టి తనను పెళ్లి చేసుకోవాలని లేకుంటే చంపేస్తానంటూ బెదిరించడంతో పాటు కిడ్నాప్ చేసేందుకు యత్నించగా, బాలిక ఒక్కసారిగా కేకలు వేస్తూ రోధించడం తో అటువైపు వచ్చిన ఓ యువకుడు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతోనే కారులో పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై బాధిత బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ బాబు తెలిపారు.

కంటి సమస్యలతో ఎవరూ బాధపడొద్దు

- 1392 మందికి ఉచిత కంటి ఆఫరేషన్
- బీసీఎం వ్యవస్థాపకుడు రాజలింగం-రీట బహదూర్‌షా

బోయినపల్లి, సెప్టెంబర్ 23: కంటి సమస్యలతో ఎవరూ బాధ పడొద్దని బీసీఎం వ్యవస్థాపకుడు ప్రముఖ కంటి వైద్య నిపుణుడు వైరాగ్యం రాజలింగం-రిట బహదూర్‌షా అన్నారు. కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో ఆదివారం 54 మందికి కంటి ఆఫరేషన్ చేసి, సోమవారం వారందరికీ కంటి దవాఖానలో మళ్లీ కంటి పరీక్షలు చేసి, కంటి చూపు పెరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కంటి వైద్యం పేద ప్రజలకు అందడం లేదని కంటి సమస్యలతో బాధ పడుతున్న ప్రతి పేదవాడికి కార్పొరేట్ కంటి వైద్యం అందించాలన్న గొప్ప లక్ష్యంతో స్వగ్రామం కొదురుపాకలో కంటి దవాఖానను ఏడాదినర క్రితం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇంత తక్కువ కాలంలో ఉమ్మడి జిల్లాతో పాటు సమీప జిల్లాల వారితో సహ 1392 మందికి ఉచిత కంటి ఆఫరేషన్ చేసినట్లు వారు చెప్పారు. ఇప్పటికే ప్రతి బుధవారం గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వాహించి కంటి ఆఫరేషన్ అవసరం ఉన్న వారిని గుర్తించి ఎంతో మందికి కంటి ఆఫరేషన్ చేసినట్లు వారు చెప్పారు. బాధితులకు రూ.50 నామినల్ ఫీజు తీసుకుని కంటి పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దవాఖాన కంటి వైద్యురాలు బిల్ల అనూషరెడ్డి, రిషబ్ మేనేజర్ దారవేణి తిరుపతి, కౌన్సిలర్ రాజు, వోటి సిబ్బంది, బిజి, చంద్రయ్య, రాజు, రాజు, సిబ్బంది పావని, రమేశ్ ఉన్నారు.

శాత్రాజుపల్లిని జీపీగా ప్రకటించాలని యువకుడి దీక్ష


నిరాహారదీక్ష చేస్తున్న మహిపాల్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 23 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిని పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ శాత్రాజుపల్లికి చెందిన మహిపాల్ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ శాత్రాజుపల్లిని మున్సిపల్‌లో చేర్చడంపై గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నా రు. మున్సిపల్ నుంచి గ్రామ పంచాయతీగా మార్చి శాత్రాజుపల్లిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్నారు. పట్టణానికి దూరంగా ఉన్న శాత్రాజుపల్లిని మున్సిపల్‌లో చేర్చడంపై తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని గ్రామ పంచాయతీగా మార్చాలని దీక్ష నిర్వహించారు. మహిపాల్‌కు గ్రామంలోని పలువురు మద్దతు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

వేములవాడ, సెప్టెంబర్ 23: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన 73 మందిని కోర్టులో బైండోవర్ చేశామని ట్రాఫిక్ ఎస్ఐ రాజు సోమవారం తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపిన వారిలో ఇద్దరికీ రూ. 3500 చొప్పున జరిమానా, 20 మందికి రూ. 2500 చొప్పున జరిమానా, 51 మందికి రూ. 1500 జరిమానాలను న్యాయమూర్తి జ్యోతిర్మయి విధించినట్లు తెలిపారు.

యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

కలెక్టరేట్, సెప్టెంబర్ 23: తెలంగాణలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో యోగా ఇన్ స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా 842 యోగా ఇన్‌స్ట్రక్టర్ పోస్టులను రిక్రూట్ చేయనుంది. పార్ట్ టైం విధానంలో వీటిని భర్తీ చేస్తున్నట్లు ప్రకటించింది. యోగా ఇన్ స్ట్రక్టర్లు(పురుష) నెలకు కనీసం 32 యోగా సెషన్లకు అటెండ్ కావాల్సి ఉంటుంది. ఇక ఫీమేల్ యోగా ఇన్ స్ట్రక్టర్లు నెలకు కనీసం 20 యోగా సెషన్లకు హాజరుకావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ పోస్టులను కేవలం విద్యార్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా భర్తీ చేస్తారు. జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్ నాలుగు జిల్లాల కలిపి కరీంనగర్ జిల్లాలోని రాంనగర్ ఆయుష్ ఆయుర్వేదిక్ కేంద్రాల్లో ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ నెల 28 శనివారం నిర్వహించనున్నారు.

ఆటో యూనియన్ ఎన్నికల సందండి

అధ్యక్షుడిగా కోసం ముగ్గురు నామినేషన్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 23 : వేములవాడ డివిజన్ ఆటోయూనియన్ ఎన్నికల సందండి మొదలైయింది. వేములవాడ డివిజన్ ఆటోయూనియన్ అధ్యక్ష పదవి కోసం నామినేషన్ స్వీకరణ కార్యక్రమం సోమవారం మొదలైయింది. అధ్యక్ష పదవి కోసం ఈ నెల 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే ఎన్నికల నిర్వాహకులు నోటిఫికేషన్ జారీ చేశారు. 23న నామినేషన్ ప్రకియ, 24న నామినేషన్ విత్‌డ్రా ఉంటుందన్నారు. 24న పోటీచేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయించనున్నారు. పోలింగ్ ఈ నెల 30 ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 2.30 వరకు ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3.30 నుంచి ఓట్ల లెక్కింపు జరపనున్నట్లు వారు పేర్కొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 23 : ఐటీఐలో ఐదో విడుత అడ్మిషన్ల కోసం దరఖాస్తుల గడువును ఈ నెల 28 వరకు పొడగిస్తున్నామని సిరిసిల్ల ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. http://iti.telang ana.gov.in వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్‌తో రిజిష్టర్ చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులు సవరించాలి

టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 23: అసంబద్ధమైన సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే సవరించాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస పేర్కొన్నారు. సోమవారం వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలో టీపీయూఎస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రాథమిక పాఠశాలల పట్ల, అక్కడ చదివే విద్యార్థులపై ప్రభుత్వ వైఖరి స్పష్టమవుతుందన్నారు. అనంతరం సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి బాలరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, రవి, గిరిధర్, శ్రీనివాస్, బాల్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 23: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు రాగులు రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పంతం రవి, డీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపూజీ జయంతి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.

విద్యార్థులకు టైబెల్ట్ అందజేత

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 23 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శాత్రాజుపల్లికి చెందిన విక్కుర్తి లక్ష్మీనారాయణ టై, బెల్ట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారయణ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఈ స్థితిలో ఉన్నామనీ మీరుకూడా కష్టపడి చదువుకోవాలని సూచించారు. అనంతరం 80 మంది విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బోయినపల్లి తిరుపతి, నూకలమర్రి ప్రధానోపాధ్యాయుడు సదానందం, మారంపల్లి రాజయ్య, మాధవి, లత, కిరణ్, మల్లేశం, సత్యనారాయణ, శ్రీకాంత్, నవీన్, నాయకులు కిశోర్, రమేశ్, సంపత్‌గౌడ్, తిరుపతిలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా అనిల్

కోనరావుపేట, సెప్టెంబర్ 23 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడిగా అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శులంతా సమావేశమయ్యారు. ఉపాధ్యక్షుడిగా కవితరెడ్డి, ట్రెజరర్‌గా వేణు, జనరల్ సెక్రటరీగా గంగాధర్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 23 : మండలంలోని గాలిపెల్లి బీసీ హాస్టల్లో పాము కాటుకు గురైన విద్యార్థి రమావత్ రోహిత్ తల్లి రజితకు పాఠశాల హెచ్ఎం పావని, సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థి ఆర్థిక పరిస్థితిని చూసి సామాజిక మాధ్యమాల ద్వారా దాతలు అందించిన ఆర్థిక సాయం రూ . 59 వేలు అందజేశామన్నారు. ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, గంగయ్య, సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక సహాయానికి సహకరించిన మారుపాక అనిల్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 23 : దుమాలకు చెందిన యువకుడు న్యాలకొండ రాకేశ్‌రెడ్డి ఇటీవల ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రెడ్డి సంఘ అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబాన్నిపరామర్శించారు. తక్షణ సాయంగా రూ.10 వేలు అందించి భరోసానిచ్చారు. సంఘం నాయకులు కోరుట్లపేట లక్ష్మారెడ్డి, మద్దుల లక్ష్మారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, జంగ బాల్‌రెడ్డి, ఇప్ప రవీందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, మాధవరెడ్డి, సత్తిరెడ్డి, సంజీవరెడ్డి, దేవరెడ్డి ఉన్నారు.

ఖాళీ పోస్టులకు దరకాస్తు చేసుకోవాలి

బోయినపల్లి, సెప్టెంబర్ 23: బోయినపల్లి మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న పీజీటీ, కెమిస్ట్రీ పోస్టులకు ప్రతిపాదికన బోధించుటకు అర్హులైన అభ్యర్థుల నుం చి దరకాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపా ల్ రఘునాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకు రసాయణ శాస్త్రం బోధించేందుకు ఎంఎస్సీ (కెమిస్ట్రీ)తో పాటు, బీఈడీలో ఫిజికల్ సైన్స్ మెథడాలజీ చేసి న వారు దరకాస్తు చేసుకొనేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25 ఉదయం 10 గంటలకు బోయినపల్లి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలోడెమోకుహాజరుకావాలన్నారు.

పరిహారం అందజేత

ముస్తాబాద్, సెప్టెంబర్ 23 : మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు విద్యుత్ షాక్‌తో మూగజీవాలు మృతి చెందడంతో బాధిత కుటుంబాలకు పరిహారం సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అందజేశారు. మండల కేంద్రానికి చెందిన చెవుల గోపయ్యకు చెందిన రెండు పశువులు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, సెస్ సంస్థ ద్వారా మంజూరైన రూ.14 వేలు, గూడెం గ్రామానికి చెందిన గంగబద్రి సత్తయ్యకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, రూ.40 వేల చెక్కును సెస్ కార్యాలయంలో అందజేశారు.

సర్దుబాటు నిబంధనలు మార్చాలి

వేములవాడ, సెప్టెంబర్ 23 : అశాస్త్రీయమైన హేతుబద్ధమైన ఉపాధ్యాయుల బదిలీల నిబంధనలను వెంటనే ప్రభుత్వం సవరించాలిని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి కే హరిదర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనలు అశాస్త్రీయంగా ఉన్నాయని, వాటిని తక్షణమే మార్చాలని వారి డిమాండ్ చేశారు.

ధర్మారంలో పశువైద్య శిబిరం

కోనరావుపేట, సెప్టెంబర్ 23 : మండలంలోని ధర్మారంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. డైరీ అధ్యక్షుడు అసరి ఎల్లయ్య, డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, బీఎఫ్ సూపర్‌వైజర్ రాములు, కార్యదర్శి పర్శరాములు, డైరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో శ్రమదానం

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 23: తంగళ్లపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం శ్రమదానం చేశారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానంతో పాటు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రెహన, వైస్ ప్రిన్సిపాల్ అనూష, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాణిశ్రీ, విద్యార్థులు ఉన్నారు.